# వసుధ

## చెన్ను సుశీలారామం





"ఫాదర్ సీరియస్... స్టార్ట్ ఇమీడియట్లీ..." టెలిగ్రాం చదువుకున్న రాజేంద్రకు గుండె ఆగినంతపనైంది. అతని ఒళ్లంతా చల్లబడిపోయింది. నిస్సత్తువుగా.. అక్కడే కూలబడిపోయాడు.

"నాన్న.. నాన్నకేమైంది? ఆయనకేదన్నా జరిగితే, తను బతగ్గలడా? తల్లి ఎలా వుంటుందో... తల్లి ప్రేమ ఎలాంటిదో.. తను ఎరగడు. తల్లి తండ్రి... అక్కా, చెల్లి.. అన్నాతమ్ముడు.. అన్నీ తనే అయ్యి పెంచాడు నాన్న. తను భూమ్మీద పడ్డ వెంటనే.. తల్లి పైలోకాలకెళ్ళిపోయింది. అందరి తండ్రుల్లా తనని చీదరించుకోలేదు నాన్న. పుట్టగానే, తల్లిని మింగేసిన నష్టజాతకుడని.. తనని నిందించలేదు నాన్న. ఎవ్వరెన్ని విధాల వత్తిడి చేసినా తిరిగి తన జీవితంలోకి మరో స్త్రీని తెచ్చుకోలేదు నాన్న. తనని సవత్తల్లి బార్ని పడనివ్వకుండా.. ఎంతో అపురూపంగా కంటికి రెప్పలా పెంచుకొచ్చాడు. ఆడుకునే ఆటబొమ్మలు దగ్గర్నుండి కట్టుకునే బట్టలవరకూ స్నేహం చేసే స్నేహితుల దగ్గర్నుండి... చదువుకునే చదువు వరకూ అన్నీ తనిష్టప్రకారమే జరిపించాడు నాన్న. తల్లిలేని పిల్లాడని అందరూ తనమీద సానుభూతి చూపిస్తున్నా... అసలు.. ఆ బాధ ఎలా ఉంటుందో కూడా ఎరగని తను హేపీగానే బతికాడు. తనకి దేనికీ లోటు లేదు. ఉద్యోగం చెయ్యాల్సిన అవసరం లేకపోయినా... తను ఇష్టపడ్డాడు గనక ఇంత దూరం పంపించాడు నాన్న. నాన్న తన ప్రాణం.. తన ఊపిరి.. తన సర్వస్వం..

## డైనింగ్ రూమ్ చూస్తే ఆకలి అనిపించాలి

* డైనింగ్ రూమ్‌లోకి వెళ్ళగానే తినాలని పించేట్టుగా ఉండాలి.
* మంచి డైనింగ్ టేబుల్, కూర్చుని తినడానికి అనువుగా వుండే కుర్చీలు ఉండాలి.
* డైనింగ్ టేబుల్‌మీద అలంకరించిన చిన్న ఫ్లవర్‌వేజ్ హృదయాలను దోచుకుంటుంది.
* అందుబాటులో ఫ్రిజ్.
* హాలులో కూర్చున్నవారికి కనిపించకుండా, కిచెన్‌లోంచి సామాను తెచ్చుకోవటానికి వీలుగా రూమ్ అరేంజ్‌మెంటు వుండాలి.
* గోడకున్న షెల్ఫ్‌లో జ్యూస్ సెట్, టీ సెట్, టిఫిన్ ప్లేట్స్, కప్పులు ఉంచుకోవాలి.
* అక్కడ ఒక కార్నర్‌లో సింక్, ప్రక్కనే హోల్డర్‌కి టవల్ ఉంచాలి.



* డైనింగ్ టేబుల్ మీద డిషెస్ చూడగానే ఆకలి ప్రారంభమవుతుంది.

మీకు కూడా ఆకలివేస్తోందా రండి అందరం తిందాం!

- జి. శ్రీనివాస్

నాన్నకేమైంది? ఎలా ఉన్నారు?"

రాజేంద్రను గమనించిన అతని కొలీగ్ రావు.. అతని దగ్గరకొచ్చి అతని చేతిలోని టెలిగ్రాం అందుకుని చదివాడు "ఓ మై గాడ్.. ఏంటి రాజేంద్రా.. ఇంకా, ఇక్కడే కూచున్నావు? ఓ గంటలో ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ ఉంది. నేను ఎలాగోలా, రిజర్వేషను సంపాయిస్తాగాని.. నువ్వు బయల్దేరు. రూంకెళ్ళి రెండు జతల బట్టలవీ బేగ్‌లో పెట్టుకుని అట్నుండటు స్టేషన్‌కెళ్దాం. ఊ హరియప్ రాజేంద్రా డోంట్ వర్రీ... మీ ఫాదర్‌కేంగాదు.. నువ్వు బెంగపడకు. ఆ నేను వెళ్ళి మేనేజర్‌కి చెప్పి వస్తాను.." రావు గబగబా అన్ని పన్లూ కానిచ్చి.. రాజేంద్రను ట్రెయినెక్కించి వచ్చాడు.

* * *

ఇంట్లో అడుగుపెట్టేసరికి ఎలాంటి దృశ్యం చూడాల్సొస్తుందోనని రాజేంద్ర దడదళ్ళాడిపోయాడు. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. నౌకరు రామయ్య ఎదురొచ్చి రాజేంద్ర చేతిలోని బేగ్ అందుకున్నాడు.

"రామయ్యా! నాన్న.." అంతకు మించి మాట్లాళ్ళేకపోయాడు.

"చినబాబూ.. పెద్దయ్యగారికి చాలా నీరసం చేసింది. ఆరి గదిలో పడుకునున్నారు..' కళ్ల నీళ్ళతో చెప్పాడు రామయ్య.

క్షణం ఆలస్యం చేయకుండా తండ్రి గదిలోకి పరుగెత్తాడు రాజేంద్ర. ఒడ్డు పొడుగు వున్న ఆరడుగుల చెయెత్తు మనిషి. ఎముకల గూడులా మంచానికంటుకుపోయి నీర్సంగా, నిస్సత్తువుగా వున్న తండ్రిని చూడగానే రాజేంద్రకు ఏడుపొచ్చేసింది. "నాన్నా" అంటూ వెళ్ళి తండ్రిని వాటేసుకున్నాడు.

కన్న కొడుకును చూసుకున్న మూర్తిగారి ముఖంలోకి వెలుగొచ్చింది. "బాబూ రాజేంద్రా వచ్చావా? నాకేం కాలేదురా కన్నా. నువ్వు బాధపడకు. మామూలు నీరసమే. వద్దమ్మా వాడు కంగారుపడతాడు అంటే వినిపించుకోలేదు వసుధ. పిచ్చిపిల్ల. తను కంగారుపడిపోయి, నీకు టెలిగ్రాం ఇప్పించింది. నాకూ నిన్ను చూడాలని పించి కాదన్లేకపోయాను బాబూ.. రాత్రనగా బయల్దేరావు.. రాత్రంతా నిద్రపోయినట్టు లేదు. చూడు ముఖం ఎలా వాడిపోయిందో. నువ్వెళ్ళి ముఖం కడుక్కుని, టిఫిన్ తిని కాస్సేపు విశ్రాంతిగా పడుకో నాన్నా.." కొడుకును చూసుకున్న ఆనందంలో మూర్తిగారికి నీరసం మూడొంతులు తగ్గిపోయినట్టనిపించింది.

ఇంతలో వసుధ గాజు గ్లాసు నిండుగా పళ్ళరసంతో.. ఆ గదిలోకి అడుగుపెట్టింది. "అమ్మా వసుధా వచ్చావా! రామ్మా! ఇడుగో నీ బావ రాజేంద్ర"

"బావా!బావున్నావా?" పలకరించింది వసుధ.

"ఎవరూ అత్తయ్య కూతురు వసుధే? రెండు పిలకలేసుకుని చీమిడి ముక్కుతో, తిరిగే ఆ పిల్ల ఈ వసుధా?" ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు రాజేంద్ర.

"చూడు మావయ్యా.. బావేమంటున్నాడో? నువ్వు మాత్రం చిన్నప్పుడెలా వుండేవాడివేంటి? జారిపోతూన్న లాగూతో.. నత్తినత్తిగా మాట్లాడ్తూండేవాడివి గదూ? అద్సరే.. ఇప్పటికైనా, నీ నత్తి తగ్గిందా?" నవ్వుతూ అడిగింది వసుధ.

"అబ్బో మాటలు బాగా నేర్చావే?"

"మరేంటనుకున్నావ్? మాట్లాడ్డం మీ బస్తీవాళ్ళకేగాదు మా పల్లెటూరివాళ్ళకూ చాత నవును బావా.. ఆ మాటల్లోబడి మర్చేపోయాను. మావయ్యా ముందు నువ్వీ పళ్ళరసం తాగు.."

"అబ్బా వసుధా ఇందాకనేగదమ్మా హార్లిక్స్ తాగాను" చిన్నపిల్లాళ్ళా మారాం చేశారు మూర్తిగారు.


"ఇందాకనా? గంట దాటి పదిహేన్నిమిషాలైంది. ఈ జ్యూస్ పావుగంట క్రితం తాగాల్సింది. ఊఁ.. తాగు మామయ్యా" చిన్నపిల్లాడ్ని పొదివి పట్టుకున్నట్టు రావుగార్ని లేపి పట్టుకుని, జ్యూస్ తాగించి, నేప్‌కిన్తో మూతి తుడ్చి తిరిగి పడుకోబెట్టింది.

"బావా నువ్వు బ్రష్ చేసుకుని స్నానం అదీ కానిచ్చేసరికి టిఫిన్, కాఫీ రెడీగా ఉంచుతాను"

"అవన్నీ తర్వాత కానిస్తాగాని ముందు నాకు ఓ కప్పు స్ట్రాంగ్ కాఫీ కావాలి వసుధా. అది కడుపులో పడితేగాని ఈ బండి పన్జెయ్యదు."

"ఏంటీ మొహం కడుక్కోకుండా, స్నానం చెయ్యకుండా కాఫీ తాగేస్తావా? అంటే బెడ్‌కాఫీ అంటారే అదన్నమాట? కానీ, బావా! బ్రష్ చేసుకోకుండా కాఫీ తాగితే.. యాక్ వాంతి రాదూ? కాఫీతోబాటు నోట్లో వున్న సూక్ష్మక్రిములన్నీ నీ గొంతులోంచి, కడుపులోకి పోయి అవి ఎన్నోరకాల రోగాలకు దారితీస్తాయి."

"ఆగాగు.." వసుధ మాటల్ని మధ్యలోనే అడ్డుకున్నాడు రాజేంద్ర, "ఏంటీ ఎలిమెంటరీ స్కూలు పిల్లాడికి చెప్తున్నట్టు పాఠం చెప్పేస్తున్నావు? ఇంతకీ నాకు కాఫీ ఇస్తావా? రామయ్యనడిగి తాగనా?"




"అలాగేం పాపం.. నేను చెప్తే తప్ప రామయ్య నీకు ఏదీ ఇవ్వడు. ఐనా ఏంటిది బావా అసహ్యంగా వెళ్ళి చక్కగా బ్రష్ చేసి స్నానం కానిచ్చి అట్నుండటు పూజ గదిలోకెళ్ళి దీపం వెలిగించి దండం పెట్టుకుని, భోజనాల బల్లదగ్గరకొచ్చెయ్యి."

"ఆపు తల్లీ నీ దండకం. ఇందాక బ్రష్ చేసుకుని స్నానం కానిచ్చి రమ్మన్నావు. ఇప్పుడేమో దేవుడి గదిలోకెళ్ళి దీపధూపనైవేద్యాలు చెల్లించుకు రమ్మంటున్నావు. ఇంకాస్సేపాగితే అష్టోత్తరాలు, శతసహస్రనామాలు చదవాలంటావేమో. బాబోయ్ నే వెళ్తున్నాను" అంటూ అక్కడ్నుండి లేచి పరుగులాంటి నడకతో, వెళ్ళిపోయాడు రాజేంద్ర.

కొడుకుని, మేనగోడల్ని అలా చూస్తున్న మూర్తిగారి మనసు ఆనందంతో నిండిపోయింది. ఆయన్లో నీర్సమంతా హుష్ కాకిలా ఎగిరిపోయింది. ఒకరు ఆసరాగా వుండి పట్టుకు లేపితేగాని లేవలేని స్థితిలో వున్నవాడల్లా ఉత్సాహంగా, మంచం మీంచి లేచి నిలబడబోయాడు.

"మామయ్యా నువ్వు ఎక్కువ శ్రమపడకూడ దన్నారు డాక్టరు బాబాయ్‌గారు. కొడుకును చూసుకున్న ఆనందంతో లేచి ఇల్లంతా, తిరిగెయ్యాలనుంది గదూ నీకు? కానీ ఇంకా రెండ్రోజులాగు మామయ్యా అప్పటికి నువ్వు మరికాస్త శక్తి పుంజుకోగలుగుతావు. అప్పుడింక నీ ఇష్టం. నీకు కూర్చునుండాలనుంటే ఇదిగో ఈ పడక్కుర్చీలో కూచుందువుగాని. నన్నుగాని, రామయ్యనుగాని సాయంగా పట్టుకోకుండా నువ్వొక్కడివే లేవడాన్కి ప్రయత్నించకు. కళ్ళు తిరిగినాయంటే ప్రమాదం" అతన్ని పట్టుకుని, మంచం పక్కనే వున్న పడక్కుర్చీలో కూచోబెట్టింది వసుధ.

"మావయ్యా! బావకు టిఫిన్ పెట్టొస్తాను.." అక్కడ నుండి వెళ్ళింది వసుధ.




ఢిల్లీ తెలుగుసంఘం రజతోత్సవాల సందర్భంగా ఇటీవల మూడు రోజుల పాటు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఢిల్లీ ఏ.పి. భవన్‌లో కూచిపూడి నృత్య నాటిక 'పులకిత పుష్కర గోదావరి'ని ప్రదర్శిస్తున్న మద్దాలి ఉషా గాయత్రి శిష్యురాళ్ళు

రాజేంద్ర ఫ్రెష్‌గా తయారయ్యి టిఫిన్ కాఫీ కానిచ్చి వచ్చి తండ్రిదగ్గర కూచున్నాడు. "నాన్నా ఇప్పుడు చెప్పండి. ఏమిటింత నీరసంగా అయిపోయారు? డాక్టరంకులేవన్నారు."

"ఏం లేదు నాన్నా నాది మామూలు నీర్సమే. నువ్వు భయపడేంత జబ్బేమీ లేదు నాకు. ఈ మధ్య సరైన ఆకల్లేక ఏవీ తినేవాడ్నిగాదు. దానికి తోడు నాకు హై బి.పి. వుందిగదా. నాలుగు రోజుల క్రితం అది మరికాస్త పెరిగిందట. సమయానికి వసుధ ఇక్కడుండబట్టి. నా ఆలనా, పాలనా చూస్తోంది. నిజం చెప్పొద్దూ.. చిన్నతనాన్న మా అమ్మ పెళ్ళయ్యాక మీ అమ్మకూడా నన్నింత ఆదరంగా చూసుండరు. వాళ్లను మరపించి నన్ను కనిపెట్టుకునుంటుంది. వయసులో, చిన్నపిల్లయినా చాలా గొప్ప మనసు వసుధది. భూదేవికున్నంత ఓర్పు, సహనం వున్నాయి ఆ తల్లిలో."

"నాన్నా వసుధ మనింటికొచ్చి ఎన్నిరోజులైంది? అత్తయ్య రాలేదా? అసలు మామయ్య వసుధనిక్కడికెలా పంపించాడు?"

"బాబూ.. నీకు అవేవీ తెలీవుగదూ? ఈ మధ్యనే కారు యాక్సిడెంట్‌లో అత్తయ్య, మామయ్య పోయారు. విషయం తెల్సి నేను వెళ్ళి వసుధను మనింటికి తీసుకొచ్చేశాను. బాబూ రాజేంద్రా! వసుధ ఇక్కడికొచ్చింది మొదలు గమనిస్తూనే వున్నాను. అమ్మాయి చాలా యోగ్యురాలు. పెద్దగా చదువుకోలేదు అన్న విషయం ఒక్కటి తప్పించి అన్నివిధాలా అనుకూలవతియైన పిల్ల. ఐనా ఆడపిల్లకు పెద్దచదువులెందుకు చెప్పు? చదివి, ఉద్యోగం చెయ్యాల్సిన అవసరం మనకు లేదు. ఇదంతా నీకు ఎందుకు చెప్తున్నానంటే, వసుధ నాకు అన్నివిధాలుగాను నచ్చింది. నా మనసునెంతో ఆకట్టుకుంది. చెల్లెలి కూతురన్న బంధంతో నేనీమాట అనడంలేదు. పెళ్ళయ్యింది మొదలూ మీ అత్తయ్య సుఖపడింది లేదు. వ్యసనాలకు బానిసైన మీ మావయ్య ఆస్తంతా ఆర్పేశాడు. అభిమానవతి అయిన నా చెల్లి ఎంత కష్టంలో వున్నాసరే దేహీ అంటూ ఏనాడూ పుట్టింటికొచ్చి చెయ్యి చాచలేదు. వసుధ చిన్నతనాన్న వాళ్ళింటికెళ్ళినప్పుడు నా బావ విషయం తెలుసుకున్న నేను అతన్ని మందలించి బుద్ధి చెప్పబోతే రెచ్చిపోయి నామీదే చెయ్యి చేసుకున్నాడు. ఆ కోపంతో, తిరిగి ఏనాడూ నేను ఆ ఇంటి గడప తొక్కలేదు. తిరిగి ఇలా చెల్లి, బావ చనిపోయినట్టు తెలుసుకుని వాళ్లింటి గడప తొక్కాల్సొచ్చింది. మేనమామను నేనుండగా వసుధను దిక్కులేని అనాథను చెయ్యలేనుగదా అందుకే నాతో తీసుకొచ్చేశాను. వసుధలో తండ్రి బుద్ధులు లేశమంతైనా కానరావు. అంతా తల్లి పోలికే. వసుధను చూస్తూంటే నా చెల్లెల్ని చూస్తున్నట్టే వుంది. బాబూ! నేను కాటిక్కాళ్ళు



చాచుక్కూచున్నాను. ఆ భగవంతుడి దగ్గర్నుండి ఏ క్షణాన్నయినా పిలుపొస్తుంది నాకు. నేను అన్నీ చక్కబెట్టుకుని ఆయన పిలుపుకోసం ఎదురు చూస్తూ వుండాలి. నాకేబాధ్యతలూ లేవు. ఉన్నది ఒకే ఒక్క కోరిక. నీ కళ్యాణం నా కళ్ళారా చూడాలి.."

తండ్రి మాటల్ని మధ్యలోనే అడ్డుకున్నాడు రాజేంద్ర. "నాకు అప్పుడే పెళ్ళేంటి నాన్నా? నా పెళ్ళి గురించి మీరెందుకింతగా కంగారు పడ్తున్నారు?"

"నీ పెళ్ళికోసం కంగారుగాదు బాబూ. నాకు ఆ భగవంతుడి దగ్గర్నుండి పిలుపొస్తుందని కంగారుపడ్తున్నాను. ఒక్కగానొక్క బిడ్డ పెళ్ళి ముచ్చట కళ్ళారా తిలకిస్తే ఆ తర్వాత నేనేమైపోయినా దిగులుండదు. బాబూ! వసుధ అన్ని విధాలా మనింటికి కోడలయ్యే అర్హతలున్న పిల్ల".

తండ్రి మాటలు రాజేంద్రలో కలవరాన్ని లేపాయి. అతని మనసంతా చేదు తిన్నట్టయిపోయింది. అతను ప్రేమించి మనసు గది నిండా నిండి వున్నది రమ్య. ఇంక ఉపేక్షించి ప్రయోజనం లేదని తను మనసారా కోరుకున్నది తన కొలీగ్ రమ్యనని.. ఆమెనే వివాహమాడ నిర్ణయించుకున్నానని. ఆ విషయం తండ్రితో చెప్పెయ్యాలని సంసిద్ధుడయ్యాడు.

ఇంతలో డాక్టరు వర్మగారొచ్చారక్కడికి. "వాటె సర్‌ప్రైజ్ ఏంటింత మార్పు? ఓహో ఇదన్న విషయం. ఏమోయ్ రాజేంద్రా, ఎప్పుడొచ్చావ్?" వర్మ పలకరించాడు.

"నమస్తే అంకుల్. నేను ఉదయాన్నే వచ్చాను అంకుల్. ఏంటి ఇంత సడన్‌గా నాన్నగారిలా సిక్కైపోయారు?"

డాక్టరు వర్మ మూర్తిగారి పక్కనే కూచుని ఆయనకు బి.పి. చూడసాగారు. "అబ్బ.. ఇంతకాలానికి మీ నాన్నకి బి.పి. నార్మల్‌కొచ్చింది. ఇదిగో చూడు రాజేంద్రా ఇదంతా నీ మహిమేనోయ్. యస్ ఈ మధ్యకాలంలో, మీ నాన్న ఎప్పుడూ ఇలా కన్పించలేదు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ హై బి.పి.తో రెస్ట్‌లెస్‌గా నీర్సంగా వుండేవాడు. అనవసరమైన ఆలోచనల్తో మనసు పాడుచేసుకుంటూ బి.పి. పెంచుకోవద్దని ఎన్ని విధాల చెప్పినా నా మాట మీ నాన్న ఎప్పుడు విన్నాడు గనక?"

"సర్లేరా అప్పుడే మొదలెట్టావా నా మీద ఫిర్యాదులు? ఎవరికైనా బి.పి. పెంచుకోవాలని, సరదాగా ఉంటుందట్రా? అసలా బ్లెడ్ ప్రెషరు ఎప్పుడు, ఎందుకు, ఎలా పెరిగిపోతుందో ఎవరికైనా తెలిసి ఛస్తేగా?"

"అంటే మా డాక్టర్లెందుకున్నారనుకుంటు న్నావ్? ఓరే మూర్తీ అన్ని సంవత్సరాలు అంత కష్టపడి, డాక్టరు కోర్సు చదివింది ఏ రోగం ఎప్పుడు ఎందుకు, ఎలా వస్తుందో తెల్సుకోడానికి. వాటికి మందులేసి తగ్గించడానికేరా. అద్సరే రాజేంద్రా నువ్వొచ్చి చాలారోజులైంది. ఏంటోయ్ ఉద్యోగానికే అంకితమైపోయినట్టున్నావ్? ఈ మధ్య హైదరాబాదుకు ట్రాన్స్‌ఫరైందట. ఎందుకయ్యా అంత దూరాన పన్జెయ్యడం? మీ నాన్న ఒక్కడూ ఇక్కడుంటాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఊరు వదలడు. పోనీ నువ్వు ఇక్కడికి దగ్గర్లో ట్రాన్స్‌ఫర్‌కి ట్రై చెయ్య కూడదూ?"

"నాకూ అదే ఆలోచనగా వుందంకుల్. కానీ, మొన్ననే ప్రమోషన్‌మీదక్కడికి మార్చారు. ఓ సంవత్సరమన్నా ఆగితేగాని నన్నక్కడ్నుంచి కదపరు అంకుల్. ఈసారి నాతోబాటు నాన్నని హైద్రాబాద్ తీసుకెళ్ళి బాడీ చెకప్ చేయిస్తాను."

"బాబూ ఎందుకురా ఇప్పుడవన్నీ? ఇప్పుడు నాకేరోగమూ లేదు".

"ఆ విషయం నిర్ధారించాల్సింది నేను. డాక్టర్ని నేనా? నువ్వా? మీ నాన్న అలాగే అంటాడుగాని, రాజేంద్రా నువ్వు మీ నాన్నని తీసుకెళ్ళి అన్ని టెస్టులు చేయించవోయ్. కాని కొంతకాలం రెస్టు తీసుకున్నాక తీసుకెళ్దువుగాని. ఇప్పట్లో అంతదూరం ప్రయాణం మంచిదికాదు మీ నాన్నకు. మరి నేను వెళ్తాను. క్లినిక్కెళ్ళే టైమైంది. పేషెంట్స్ వెయిట్ చేస్తుంటారక్కడ. మెడిసిన్స్ అవే కంటిన్యూ చెయ్యండి." డాక్టరు వర్మ బైల్దేరాడు.

అతన్ని కారుదాకా దిగబెట్టడానికి రాజేంద్ర అతని వెనకే వెళ్ళాడు. వర్మ కారెక్కబోతూ ఆగి రాజేంద్రకు చెప్పాడు,

"రాజేంద్రా.. నీకో ముఖ్యమైన విషయం చెప్పాలి. మీ నాన్నకి బి.పి. రేజయ్యి మైల్డ్‌గా హార్ట్ ఎటాక్ వచ్చింది. సమయానికి వసుధ దగ్గరుంది గనక వెంటనే నాకు ఫోన్ చేసింది. సరైన టైంకి వైద్యం అందబట్టే మీ నాన్న సేవయ్యాడు. ఏమాత్రం ఆలస్యం జరిగినా పరిణామం చాలా తీవ్రంగా వుండేది. ఇంతకీ నేను చెప్పొచ్చేదేంటంటే.. సాధ్యమైనంతవరకూ మీ నాన్నని ఎలాంటి వర్రీ పడకుండా పీస్‌ఫుల్‌గా, సంతోషంగా వుండేట్టు చూసుకోవాలి. మెంటల్‌గా ఏమాత్రం టెన్షన్ పడి స్ట్రెయినైనా చాలా ప్రోబ్లం ఫేస్ చెయ్యాల్సొస్తుంది. ఓకే నేను వెళ్తాను. రేపు ఆస్పత్రికెళ్తూ ఇదే టైంకి వస్తాను" డాక్టరు కారెక్కి వెళ్ళిపోయాడు.

* * *

"నాన్నా.. నేను ఈ రాత్రి బండికే బైల్దేరతాను"

కొడుకు మాటతో దిగాలుపడిపోయాడు మూర్తి. "అదేంటి బాబూ వారం రోజులన్నా వుంటావనుకున్నాను. అప్పుడే వెళ్తానంటున్నావు?"

"వచ్చే నెల్లో వరసగా నాల్గురోజులు హాలిడేస్ వస్తున్నాయి. మరో నాలుగు రోజులు లీవ్ పెట్టుకుని వస్తాను. ఇప్పుడు మాత్రం వెళ్ళాలి. ఐనా, మిమ్మల్ని జాగ్రత్తగా, కనిపెట్టుకుని ఉండటాన్కి వసుధ వుంది. అందువల్ల నాకు మీ గురించి బెంగ లేకుండా మనసు ప్రశాంతంగా వుంది."

"అవును బాబూ! నువ్వన్నమాట నిజమే. వసుధ తల్లి నన్ను పసిబిడ్డని సాకుతున్నంత జాగ్రత్తగా చూసుకుంటోంది. ఆ విషయంలో ఎలాంటి బెంగా లేదు. కానీ నా మనసులో ఒకే ఒక్క ఆలోచనుంది. అది నెరవేరిందంటే ఇంక నాకే దిగులూ ఉండదు. నువ్వు నా మాటకు విలువిస్తావన్న నమ్మకంతోనే నీ మీద కొండంత ఆశ పెట్టుకుని వసుధను మనింటి కోడలిగా నిశ్చ యించి వచ్చే నెల ముప్పైన ముహూర్తం పెట్టించాను."

తండ్రి మాటతో రాజేంద్రకు నెత్తిన పిడుగు పడ్డట్టయింది. చేష్టలు దక్కి తండ్రివైపు వెర్రిగా చూడసాగాడు. "ఏంటి బాబూ అలా చూస్తున్నావ్? నీకు చెప్పకుండా, నీ అంగీకారం తీసుకోకుండా ఈ పన్జేశానని ఆశ్చర్యపోతు న్నారా? లేక నా పెళ్ళి విషయంలో ఈ ముసలాడేంటి ఇలా కల్పించుకుని నిర్ణయం తీసుకున్నాడని కోపగించుకుంటున్నావా? బాబూ రాజేంద్రా నేనేం చేసినా, నీ మంచికే. నువ్వు సుఖపడాలనే చేస్తానని నీకూ తెలుసు. అందుకే, నువ్వు వచ్చే వరకూ ఆగి, నీ అంగీకారం

## కాల్పుల విరమణ

గ్రామాలను పర్వతాలను
రెండుగా చీల్చుతూ లక్ష్మణరేఖ...
పహారాగా... ఎదురెదురుగా
ఇరుదేశాల ఎనభైవేల సైనికులు..
తుపాకులెక్కుపెట్టి.. ఆజ్ఞకై
ఎదరుచూపు... అంతుచూడ్డానికై
పండుగ పవిత్రతను కాపాడుతూ
నిండు మనసుతో అడుగువేస్తూ
భారతప్రధాని ప్రతిపాదన..
'నియంత్రణ రేఖ పొడవునా
రణగొణధ్వని విరమణ...'
శవాల వశంతో పరవశించక
స్వదేశంలో సవాళ్ళను ఎదుర్కొంటూ
సరిహద్దుల్లో శాంతిగీతాలాపనకై
'పొరుగు'వారికి 'సుకవి' నివేదన...
ప్రస్తుత ప్రశాంత వాతావరణంలో
తమకు నచ్చిన భాష్యం చెబుతూ
వాదనలో నెగ్గటానికి ప్రయత్నించవద్దు...
అహాన్ని వీడి ద్వైపాక్షిక చర్చలతో
సామరస్య పరిష్కారమే ముద్దు.

- గుండాన జోగారావు

## టాలీవుడ్‌లో కత్రీనా మకాం!

కైపెక్కించే ఫిగర్ కత్రీనాకైఫ్‌కి ఇటు తెలుగులోనూ, అటు హిందీలోనూ మంచి ఆఫర్లు వస్తున్నాయట. హిందీ 'బూమ్' సినిమా పరాజయం పాలైనా, దేవ కన్యల్ని తలదన్నే కత్రీనా అందం మాత్రం ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. దాంతో కత్రీనాకి బాలీవుడ్ భరోసా ఇచ్చింది. తెలుగులో 'మల్లీశ్వరి'లో నటిస్తుండగానే పెద్ద ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. అంటే మరో బాలీవుడ్ సుందరి హైదరాబాద్‌లో మకాం వేయబోతున్నట్లే!



తీస్కోకుండా, మొన్న నాకు అంత జబ్బు చేసినప్పుడు నేనేమై పోతానో అని బెంగ పడి, నా ప్రాణం పోయే లోపల, నీ వివాహం చూడాలన్న ఆశకొద్దీ ఈ పన్జేశాను. బాబూ వసుధను చూశావు గదా అన్నివిధాల నీకు తగిన పిల్ల. ఆసలు వసుధను నా కోడలుగా చేస్కోవాలి అనుకున్న క్షణం నుండీ చిత్రంగా నా మనసుకెంతో సంతోషంగాను, ప్రశాంతతగాను నిశ్చింతగానూ అనిపిస్తూంది బాబూ. డబ్బుకాశించి ఎక్కడో బైట పిల్లను నీకు కట్టబెట్టే ఏవో ఆ పిల్ల గుణగణాలు మంచి చెడ్డలు ఎలాంటివో.. కుటుంబం పరువు మర్యాదలు.. వాళ్ళ ఆచార వ్యవహారాలు.. కట్టుబాట్లు ఎలాంటివో మనకెలా తెలుస్తుంది? పెళ్ళన్నది నూరేళ్ళ పంట. అందుకే బాగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నాను. అదృష్టంకొద్దీ వసుధ మనకు దొరికింది. అసలు ఇప్పుడు మరో అమ్మాయిని నా కోడలిగా తల్చుకోడానికే నా మనసంగీకరించడం లేదు. అంగీకరించదు కూడాను. నువ్వు పెళ్ళికి పది రోజులు శలవు పెట్టుకునిరా. ఇక్కడ అన్ని ఏర్పాట్లు నేను చూసుకుంటాను" ఉత్సాహంగా ముసలాయన ఇంకా మాట్లాడ్తూనే వున్నాడు.

కానీ రాజేంద్ర మనసు పరిపరి విధాల పోతోంది. తండ్రి మాటల్నతడు జీర్ణించుకోలేక పోతున్నాడు. అతని మదిలో రమ్య ఎప్పుడో స్థానమేర్పర్చుకుంది. రాజేంద్ర కొలీగ్ రమ్య. ఇద్దరూ ఒకరంటే ఒకరిష్ట పడ్తున్నారు. పెద్దల అంగీకారంతో పెళ్ళి చేసుకుందామనుకుంటున్నారు. తండ్రికి నీర్సం తగ్గాక తన మనసులోని మాట బైట పెడదామను కుంటున్నాడు. ఇంతలోనే, ఉరమని పిడుగులా తండ్రి బాంబు పేల్చాడు. ఏం చెయ్యాలో, తండ్రికెలా చెప్పాలో గుక్క తిప్పు కోలేని పరిస్థితిలో సతమతమైపోతున్నాడు రాజేంద్ర. ఏమైనాసరే రమ్య విషయం తండ్రికి చెప్పేద్దామనే నిర్ణయానికొచ్చి నోరు విప్పబోయాడు. అంతలోకి డాక్టర్ వర్మ చెప్పిన మాటలు రాజేంద్రను ఛెళ్ళున తట్టాయి. అంతే మరి నోరెత్తలేకపోయాడతను.

ఆ రాత్రే హైదరాబాద్‌కు బైల్దేరాడు రాజేంద్ర. చిన్నతనం నుండీ తన తండ్రి ఏదీ తను నోరిప్పి అడక్కుండానే సమకూర్చిపెట్టేవాడు. అప్పుడు అందరికంటే తనెంతో అదృష్టవంతుడ్నని పొంగిపోయేవాడు. కానీ, జీవితంలో అన్నిటికంటే ముఖ్యమైన వివాహం విషయంలో తండ్రి నిర్ణయాన్ని మాత్రం తన మనసంగీకరించలేకపోతోంది. తనకింత వసొచ్చిందిగా.. తనకూ ఇష్టాఇష్టాలు, అభిప్రాయాలూ వుంటాయనీ, వాట్ని గౌరవించాలన్న ఆలోచన ఆయనకెందుకు కలగలేదు? వివాహమన్నది మనిషి జీవితంలో జరిగే ముఖ్యమైన ఘట్టం. అదే తన ఇష్టానికి వ్యతిరేకంగా మనసు చంపుకుని అంగీకరించాల్సొస్తుంది. మనసులేని మనువాడి జీవితాంతం బాధపడాల్సిందేనా? ఓ గాడ్ ఈ వసుధను తన ప్రాణాన్కెక్కడ దాపురింపచేశావయ్యా? ఇప్పుడు రమ్యకి ఏమని చెప్పాలి? అసలు తన జీవితాన్నెందుకు పణంగా పెట్టాలి? తను కోరుకున్న రమ్యనే తను పెళ్ళాడ్తే? నాలుగు రోజులు బాధపడి వూర్కుంటాడు నాన్న, ఆ పైన తనని క్షమించేసి మామూలుగా వుంటాడు. కాని .. కాని.. అలా జరక్కుండా డాక్టరంకుల్ చెప్పినట్లు తను చెప్పిందానికి షాకయ్యి.. ఏదన్నా జరగరాంది జరిగి నాన్న తనకు శాశ్వతంగా దూరమైపోతే?" ఆ ఆలోచనకే రాజేంద్రకు ముచ్చెమట్లు పట్టేశాయి.

"నో.. అలా జరగడాన్కి వీల్లేదు. తనకోసం నాన్న తన జీవితాన్నే ఫణంగా పెట్టి ఎలాంటి సుఖాలకూ నోచుకోకుండా ఒంటిగా వుండిపోయి, తనను పెంచి ఇంతవాణ్ని చేశారే.. అలాంటి తండ్రికోసం తను ఈ మాత్రం చెయ్యలేడా? ఎస్ నాన్న మనసు నొప్పించకూడదు. నాన్నను పోగొట్టుకుని తను సుఖంగా, శాంతిగా బతకలేడు. ప్రతి రాచమార్గానికీ ఓ అడ్డదారున్నట్టే తన సమస్యకూ ఏదో ఒక పరిష్కార మార్గం వుండకపోదు. అదేదో మెల్లగా కనిపెట్టి నిదానంగా ఆచరణలో పెట్టాలి" రాజేంద్ర బలవంతంగా తన మనసు సమాధానపర్చుకున్నాడు.

* * *

అనుకున్నట్టుగానే మూర్తిగారు నిర్ణయించిన ముహూర్తానికి, ఆర్భాటంగా, కొడుకు పెళ్ళి జరిపించాడాయన. పెళ్ళైన కొద్దిరోజులకే తండ్రి కోసం అతనేమైపోతాడోనన్న భయంవల్లనే రాజేంద్ర తనను పెళ్ళాడాడని, తనంటే అతనికే మాత్రం ప్రేమ లేదనీ గ్రహించింది వసుధ. ఎన్నోవిధాలుగా భర్తను తనవైపు తిప్పుకోవాలనీ,

అతని మనసులో స్థానం సంపాయించాలనీ ప్రయత్నించి విఫలమైంది. పైకి మాత్రం మూర్తిగారి ఎదుట ఎంతో అన్యోన్యమైన దంపతుల్లా నటించసాగారు. ట్రాన్స్‌ఫర్‌కి ట్రైచేస్తున్నానని వసుధను తండ్రి దగ్గరే ఉంచేశాడు రాజేంద్ర.

* * *

"రమ్యా.. రమ్యా.. కాస్త ఆగు..."

"అరె.. రాజేంద్రా! ఊరినుంచి నువ్వెప్పు డొచ్చావ్? సారీ రాజేంద్రా నీ మేరేజ్‌కి రాలేకపోయాను."

"రమ్యా కాస్సేపలా పార్కులో కూచుందాం పద" ఇద్దరూ వెళ్ళి ఖాళీగా వున్నచోట చూసుకుని కూచున్నారు.

"రమ్యా నన్ను క్షమించు. నన్ను క్షమించా నంటేగాని నీ చేతులు వదలను" రమ్య రెండు చేతులూ పట్టుకుని బాధపడసాగాడు రాజేంద్ర.

అతని చేతుల్ని సున్నితంగా విడిపించుకుంది రమ్య. "రాజేంద్రా.. ఇందులో నిన్ను క్షమించడానికేం వుంది? ఎవరికెవరో పైన ఆ దేవుడే నిర్ణయించి ఉంచుతాడంటారు. ఆ ప్రకారమే, నీ మేరేజ్ జరిగింది. నువ్వు మీ నాన్నగార్కి బావుండలేదని, ఊరెళ్ళినప్పుడే నేను మా అమ్మగారికి సీరియస్‌గా వుందని మా ఊరెళ్ళిపోయాను. రెండేళ్ళుగా మంచంలో పడి తీసుకుంటున్న మా అమ్మ నేనూ ఊరెళ్ళిన నాలుగు రోజులకు పోయింది. ఆ తర్వాత మా నాన్నకూడా బాగా జబ్బుపడ్డారు. అందుకే నెల పైగానే నేనక్కడ ఉండిపోవాల్సొచ్చింది. తీరా ఇక్కడికొచ్చి చూస్తే ఏం వుంది? మొదట్లో నాకెంతో బాధగానూ, నిన్ను పొడిచి చంపెయ్యా లన్నంత కసిగానూ అన్పించింది. కానీ, నిదానంగా ఆలోచిస్తే జరిగిందాన్లో నీ తప్పేమీ లేదని పించింది. అవును రాజేంద్రా మీ నాన్న నీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మేనకోడల్ని తనింటి కోడలిగా చేస్కోవాలని ఆకాంక్షించారు. ఆయన మాట మన్నించి తండ్రి ఋణం తీర్చుకున్నావు. ఆ సమ యంలో ఆయన మాట కాదంటే బహుశా మీ నాన్న నీకు దక్కేవారు కాదు.

ఆమె మాట్లాడే తీరు చూసి అచ్చెరువొందాడు రాజేంద్ర. "రమ్యా ఏమాత్రం బాధ లేకుండా ఇంత కూల్‌గా ఎలా మాట్లాడగలుగు తున్నావ్? పైగా, నన్ను సమర్థిస్తు న్నావా? నిజం చెప్పు. నేను మరొకర్ని పెళ్ళాడ్డం నీకు బాధగా, కోపంగా లేదూ."

"ఉంది. చాలా బాధగా, అంతకు మించిన కోపంగానూ వుంది. బట్ ఏం చెయ్యమంటావ్? జరిగిపోయిందాన్ని తల్చుకుంటూ జీవితాంతం, బెంగతో కృంగి కృశించిపొమ్మంటావా? నెవ్వర్. గతం నాస్తి. ఇప్పుడు నువ్వు పెళ్ళయినవాడివి. నేను పెళ్ళి కావాల్సినదాన్ని. ఇహనుండి మన పరిధుల్లో మనం ఉండటం మంచిది. అదే ఇలా పార్కుల వెంట షికార్లు అవీ బంద్ చెయ్యాలి." సాలోచనగా అంది రమ్య.

"నో రమ్యా.. నిన్ను చూడకుండా నేను బతకలేను. నాకు జరిగిన పెళ్ళి అసలు పెళ్ళేగాదు. కొద్దిరోజుల్లోనే నేను ఏదోరకంగా వసుధను వదిలించుకుంటాను. ఆ పైన మనిద్దరం పెళ్ళిచేసుకుందాం." ఉద్వేగంగా మాట్లాడుతూ ఆమె భుజం చుట్టూ చెయ్యేసి దగ్గరకు తీసుకోబోయాడు.

తీక్షణంగా చూస్తూ లేచి నిలబడింది రమ్య. "రాజేంద్రా ఫూలిష్‌గా మాట్లాడకు. తన మేనకోడల్ని వదిలేసి నువ్వు నన్ను పెళ్ళాడేందుకు, మీ నాన్న అంగీకరిస్తారనుకుంటున్నావా?"

"నన్నంత తెలివితక్కు వగా అంచనా వెయ్యకు డియర్. నువ్వు ముత్యాల ముగ్గు సినిమా గురించి, దాన్లో విలన్ రావు గోపాల్రావు గురించి వినే వుంటావు. ఆ సినిమాలో రావు గోపాల్రావు ఉపయోగించిన ట్రిక్‌నే నేనూ వాడుకుంటాను. అదే రమ్యా, నేను లేని సమ యంలో మా బెడ్‌రూంలో అంతక్రితమే, నేను డబ్బుతో కొనేసి వుంచు కున్న మగాడ్ని దాచి నేను ఏ అర్ధరాత్రికో వచ్చి తలుపు తడ్తే ఆ ఆగంతకుడు ఒంటి మీద కట్ డ్రాయర్‌తో నన్ను గెంటు కుంటూ పారిపోబోతూంటే.. వాడ్ని మా నాన్న కళ్ళల్లో పడేలా చేసి, వసుధ అంటే అసహ్యించుకునేలా, మా నాన్న మనసు విరిచేసి వసుధ నుండి విడాకులు పొంది, ఆ తర్వాత మెల్లగా నీ గురించి ఆయనకు నూరిపోసి ఆయన చేతుల మీదుగానే మన పెళ్ళి జరిగేలా చేస్తాను. ఎలా వుంది మన ప్లాను?" గర్వంగా, కాలరెగరేస్తూ చెప్పాడు రాజేంద్ర.

అతన్నెంతగానో అసహ్యించుకుంది రమ్య. "ఛీ ఛీ నువ్వింత నీచుడవనుకోలేదు. నీ దృష్టిలో ఆడపిల్ల అంత చులకనైపోయిందా? వసుధ మీద అంత అభాండం మోపి నన్ను పెళ్ళాడ్తా నంటున్నావ్? నువ్వసలు మనిషివేనా? అంతా నీ ఇష్టమేననుకుంటున్నావా? నువ్వు నీ భార్యను వదిలించుకున్నా నేను నిన్ను పెళ్ళాడేందుకు సిద్ధంగా లేను. ఒకసారి పెళ్ళయినవాడితో నా జీవితాన్ని ముడి పెట్టుకునేంత హీనస్థితికి నేనింకా దిగజారలేదు. అలాంటి తప్పుడు పన్లు చేసి, నీ వ్యక్తిత్వాన్ని దిగజార్చుకోకు. చదువు కున్నవాడివి. సంస్కారం మర్చి ప్రవర్తించకు. నీ మనసులో



### అంత ప్రీతి ఎందుకో?

బాలీవుడ్ పెద్ద హీరోలందరూ ఇప్పుడు రాణీముఖర్జీ, ప్రీతిజింతాలే తమకు హీరోయిన్లుగా కావాలని డిమాండ్ చేస్తున్నారట. రెండు పెద్ద హిట్లు సాధించిన ప్రీతిజింతా సంగతేమో కానీ, ఎటువంటి హిట్టూ లేని రాణీ ముఖర్జీని హీరోలందరూ అంతగా ఎందుకు కోరుకుంటున్నారో అర్థం కాక బాలీవుడ్ నిర్మాతలు నానా పాట్లూ పడుతున్నారుట. ఇంతకీ అంత ప్రీతి ఎందుకో?




**"పాయ్యి"లో "పిల్లి" ఎప్పుడు లేస్తుంది?**

"ఎలుక" కనబడినప్పుడు!

✻ ✻ ✻

**బంధువులందరికీ హఠాత్తుగా "ప్రేమ" ఎప్పుడు పుట్టుకొస్తుంది?**

హఠాత్తుగా "లాటరీ"లో "కోటి రూపాయలు" తగిలినప్పుడు!

✻ ✻ ✻

**"కోనసీమలో" రైళ్ళు ఎప్పుడు తిరుగుతాయి?**

కాసు "బంగారం" వంద రూపాయలకు అమ్మినప్పుడు!

✻ ✻ ✻

**"ఖద్దరు పరిశ్రమ" తిరిగి ఎప్పుడు వికసిస్తుంది?**

మరోసారి "గాంధీ" పుట్టగానే!

✻ ✻ ✻

**"విషం" ఎప్పుడు త్రాగాలని పిస్తుంది?**

మన దగ్గర పనిచేసే "ప్యూన్" మేడ కడుతున్నప్పుడు!

✻ ✻ ✻

**"పెళ్ళి" దేనికి?**

"డబుల్ కాట్" కొనుక్కోవడానికి!

✻ ✻ ✻

**వస్తువు "రేటు" ఎప్పుడు పెరుగుతుంది?**

"అవసరం" మనదీ, "అవకాశం" ఎదుటివాడిదీ అయినప్పుడు!

✻ ✻ ✻

**"స్త్రీ" ఎటువంటి "భర్త"ను కోరుకుంటుంది?**

అడగకుండానే అన్నీ అమర్చిపెట్టే "భర్త"ని!

✻ ✻ ✻

**"భార్య" ఎప్పుడు అలుగుతుంది?**

"ప్రక్కింటావిడ" కొత్త చీర కొనుక్కున్నప్పుడు!

✻ ✻ ✻

**"వావి వరుసలు" ఎప్పుడు "గంగ"లో కలుస్తాయి?**

"కామం మితిమీరినప్పుడు! ✻

ఇలాంటి నీచమైన ఆలోచనుందని ఏమాత్రం గ్రహించినా ఇప్పుడిలా నీ వెంట వచ్చేదాన్నే గాదు. నీకు పెళ్ళయిన క్షణం నుండి నా మనసులో నీ స్థానాన్ని చెరిపేసుకున్నాను. పెళ్లంటే బొమ్మలాట గాదు. ఉన్న బొమ్మ నచ్చకపోతే మార్చి మరో బొమ్మను తెచ్చుకోడానికి. ఎప్పుడూ ఇలా పూలిష్‌గా ప్రవర్తించకు. నీ భార్య దగ్గర నీ స్థానం దిగజారక ముందే నీ పట్ల ఆమె మనసు విరిగిపోక ముందే భర్తగా నీ స్థానాన్ని నిలబెట్టుకో. మరెప్పుడూ నాతో మాట్లాడ్డానిగ్గాని, కలవడాన్కిగాని ప్రయత్నించకు. నీ మొహం చూడ్డానికే నాకు కంపరంగా వుంది" రాజేంద్రకు గడ్డిపెట్టి అక్కడ్నుండి విసవిసా నడుచుకుంటూ వెళ్ళిపోయింది రమ్య.

రమ్య మాటలకు, గుక్క తిప్పుకోలేక పోయాడు రాజేంద్ర. భార్యను వదిలించుకుని తనని పెళ్ళాడ్డాననేసరికి ఎగిరి గంతేసి తన కౌగిల్లోకొచ్చి వాలిపోతుందనుకున్న ప్రియురాలు పేడనీళ్ళు మొహం మీద కొట్టి గుమ్మం బైటికి గెంటి తలుపులేసుకున్నంత అవమానం, ఫీలయ్యాడు. ఆడది ఆమెకే లేని బాధ, బెంగ తనకెందుకనుకున్నాడు. ఇంకా ఆమె కాళ్ళావేళ్ళా బడ్డానికి మేల్ ఈగో అడ్డొచ్చిందతనికి. భార్యతోనే అన్యోన్యంగా వుంటూ చివరి రోజుల్లో తండ్రిని మనశ్శాంతిగా బతకనివ్వాలని నిర్ణయించుకున్నాడు.

* * *

రాజేంద్ర వెళ్ళేసరికి వసుధ ఇంట్లో లేదు. స్నేహితురాలి ఇంటికి వెళ్ళిందని, తానొస్తే ఇమ్మందని అటించి వున్న కవరొకటి కొడుక్కి అందించారు రావుగారు. తన రూంకెళ్ళి కవర్ చించి చదువుకోసాగాడు రాజేంద్ర.

"బావకు! నేనిలా ఉత్తరం రాస్తానని, రాయగలనని నువ్వు ఊహించి వుండవు. అసలు నేనే ఊహించలేదు. కానీ తప్పలేదు. బావా! పెళ్ళికాని క్రితం ఆడా మగా ఇద్దరూ తమకు కాబోయే జీవిత భాగస్వామి గురించి తాము గడపబోయే తమ వైవాహిక జీవితాన్ని గురించి ఎన్నో కలలు కంటుంటారు. కొందరి కలలు నిజమైతే మరికొందరి కలలు కల్లలౌతుంటాయి. ఆ రెండో కోవకి చెందినదాన్ని నేను. చిన్నతనం నుండీ నా జీవితాన్ని నీతో పంచుకోవాలని ఆశపడ్డాను. మనిద్దరికీ పెళ్ళయితే నా ఆశ నెరవేరిందని ఎంతో పొంగిపోయాను. కానీ, నీ మనసులో మరో స్త్రీ వుందని తెలుసుకొని నాలో నేనే కృంగిపోయాను. మనసులేని మనువు చేసుకున్నందుకు నీ మీద జాలిపడ్డాను. నన్ను ఇష్టపడని నీతో కలిసి బతకాల్సిన అవసరం నాకు లేదు. ఈ క్షణం నుండీ మన దార్లు వేరు. నా నుండి నీకెలాంటి అడ్డంకి, అవరోధం ఉండదు. నీ జీవితాన్ని నీ ఇష్టమైన దారికి మళ్ళించుకో.

అలాగే నా జీవితాన్ని నాకిష్టమైన పద్ధతిలో మలుచుకుంటాను. బావా! ఆడది దేన్నయినా భరిస్తుందిగానీ, భర్త మనసులో మరో ఆడది స్థానమేర్పర్చుకునుండటం మాత్రం సహించలేదు. నేను ఏడ్చి మొత్తుకుని మావయ్యకు నీ విషయం చెప్పి బలవంతంగా నిన్ను నా వైపు తిప్పుకునే ఉద్దేశం నాకెంతమాత్రం లేదు. నీ మనసులో మరో స్త్రీ ఉందని తెలుసుకున్నాక, నిన్నే పట్టుకుని వేలాడేంత వెర్రిదాన్ని కాదు నేను.

పెళ్ళి జీవితంలో ఓ భాగం మాత్రమే అని నమ్మేదాన్ని. అందుకే నువ్వు కట్టిన తాళి తీసి బీరువాలో వుంచాను. దాన్ని నువ్వు మనసుపడ్డ వారి మెడలో కట్టుకో. ఇంక నీకు నాకు ఎలాంటి బంధం లేదు. నా గురించి ఆచూకీ తీసే వ్యర్థ ప్రయత్నాలు చెయ్యకు...

.... 'వసుధ'.